ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 13 నవంబరు, 2026 | పేజీలు : 08

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/పరకాల : రెవిన్యూ కి సంబందించిన దరఖాస్తులని వేగవంతం గా పరిష్కరించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.గురువారం పరకాల ఆర్డీ వో కార్యాలయం లో వివిధ అంశాల మీద శాసనసభ్యులు, కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలన్నారు అలాగే భూ రీ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలనీ తెలిపారు. రెవిన్యూ కి సంబందించిన ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లో ఉండకుండా క్షేత్ర స్థాయి లో విచారణ జరిపించి దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

వి బి జి రామ్‌జి పనుల్లో వేగం పెంచాలి

నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి
కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ప్రజాపక్షం/ములుగు: వి బి జీ రామ్‌జి పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశం హాల్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావుతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలతో వి బి జి రామ్‌జి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉపాధి హామీ పనుల పురోగతి, ఇంకుడుగుంతలు, బోరుబావుల రీఛార్జ్ పాయింట్లు, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంకుడుగుంతలు బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, ప్రతి ఎంపిడిఓ తమ పరిధిలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పనుల అమలులో జాప్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఉపాధిహామీ పనుల అమలులో అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



రైతులు ప్రభుత్వ కేంద్రాల్లో
దినుసులు అమ్ముకోవాలి



చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

ప్రజాపక్షం/చేర్యాల: రైతులు దళారుల ఆశ్రయించకుండ ప్రభుత్వ కేంద్రాల్లో దినుసులు అమ్ముకోవాలని, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని మార్కెట్‌లో గురువారం కమిటీ పాలకవర్గంతో పాటుగా మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్నిగ్రామాల్లో ఎక్కడ కూడ రైతులు ఇబ్బంది పడకుండ అన్ని కొనుగోళు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను, ప్రజాప్రతినిధులకు సూచించారు. రైతులకు మద్దతు ధర దక్కాలనే ఉద్దేశంతో రైతుల నుండి నేరుగా ధ్యానం కొనుగోలు చేస్తుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు వడ్ల కొనుగోలు చేస్తామని అన్నారు. దలారులతో నష్టం పోతున్న రైతులకు, రైతు వ్యవసాయ కొనుగోలు కేంద్రాలు ద్వార అమ్ముకొవడంతో లాభాలు పోందవచ్చని తెలిపారు. దలారులు తమ ఇష్టా రాజ్యంగా వరి ధాన్యాని క్వింటాలుకు తక్కువ రూపాయలు చెలించి ధాన్యం దండుకుంటున్నారని, వారినుండి రైతులను కాపాడడానికి ఈ కేంద్రాలు ఉపకరిస్తాయని తెలిపారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా చేర్యాల బస్టాండ్ నుంచి కళ్యాణి గార్డెన్ వరకు భారీ నుంచి ర్యాలీ నిర్వహించారు. మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి సెపాక్ తక్రా క్రీడలు

ప్రజాపక్షం/జనగామ: జనగామ జిల్లా కేంద్రంలో గురువారం 70వ సెపాక్ తక్రా పోటీలు అట్టాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ 70వ స్కూల్ గేమ్స్ పోటీలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి భారీగా క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడలు అట్టాసంగా ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్రీడాల్ని ప్రారంభించారు. గురువారం క్రీడలు ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 70వ స్కూల్ గేమ్స్ సందర్భంగా జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో అండర్ 14 బాల బాలికల రాష్ట్ర స్థాయి సెపాక్ తక్రా పోటీలు జరగడం అభినందనీయమన్నారు. సెపాక్ తక్రా ఎంతో కష్టమైన, వినూత్నమైన క్రీడ అని, అద్భుతమైన శారీరక నైపుణ్యం, చురుకదనం, విన్యాసం అవసరమన్నారు. దక్షిణాసియా దేశాల్లో ప్రాచుర్యం పొందిన ఈ క్రీడా అసియా క్రీడల్లో కూడా గుర్తింపుపొందిందన్నారు. తరగతి గదిలో పాఠ్యపుస్తకాలుల ద్వారా విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని, అయితే క్రీడా మైదానంలో పుస్తకాలు నేర్పలేని ఎన్నో జీవిత పాఠాలను క్రీడలు నేర్పుతాయన్నారు. క్రీడాల్లో పాల్గొనడానికి ముందు వచ్చిన ప్రతి ఒక్కరూ ఇప్పటికి విజేత లేనని, ఎందుకంటే వారు భయం, బద్దకాన్ని అధిగమించి పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. గెలిచినా, ఓడినా ప్రతి ఒక్కరూ విజేతలనే విషయం క్రీడాకారులు మరిచిపోవద్దు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు కనీసం ఒక క్రీడలోనైనా పాల్గొనేలా ప్రోత్సహించాలని, ఇండోర్, అవుట్ డోర్ క్రీడల్లో ఏదో ఒకదానిని ఎంచుకునేలా వారిని తగిన సమయం ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఎంపికయ్యే అవకాశం ఉటుందన్నారు. పది జిల్లాల నుండి వంద మంది క్రీడాకారుడుల పాల్గొన్నారని, వీరితో పాటు 40 మంది కోచ్‌లు పాల్గొనడం హర్షనీయమన్నారు. ఈ పోటీల నిర్వాహణలో జనగామ జిల్లాకు క్రీడారంగానికి మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ పోటీల నిర్వాహణను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లా తొలిసారి రాష్ట్ర స్థాయి సెపాక్ తక్రా పోటీలను నిర్వహించడం జిల్లా యువన క్రీడాల శాఖ, విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కిషన్ సింగ్, ఆర్‌టిఏ సభ్యులు చిలువేరు అభిగౌడ్, విద్యాశాఖ ఏడి శ్రీనివాస్, డివైఎస్ఓ నరసింహారావు, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి గోర్ సింగ్, వివిధ జిల్లాల ఫిజికల్ డైరెక్టర్లు, టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినుల ఎంపిక



ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు జె సావిత్రి,వి శృతి లు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సత్తయ్య, ఫిజికల్ డైరెక్టర్ పి.సునీల్ కుమార్ తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 30, 2026 న వరంగల్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది వీరు ఈనెల 13,14,15,తేదీలలో కామారెడ్డి జిల్లాలో 70వ తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్)ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్ 14 బాలికల హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి వరంగల్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న సంధర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కార్యకర్తల సంక్షేమంపై కాంగ్రెస్ నేతలకు మాట్లాడే హక్కు లేదు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: కార్యకర్తల సంక్షేమంపై మాట్లాడే ముందు కాంగ్రెస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై విమర్శలు మానుకుని, తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి గతంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేసిన సేవలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను ప్రభుత్వం ఎంతో మందిని ఆదుకుందో వెల్లడించాలని ప్రశ్నించారు. మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బైరి వెంకటేష్, గర్నేపల్లి అంజయ్య,విజయ్, అనిల్, దేవరకొండ మల్లేష్, మహేష్, తదితరులు కోరారు.

మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

ప్రజాపక్షం/దేవరుప్పుల: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి బంగా భవిష్యత్తు నిర్మించుకోవాలని పలువురు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆల్ పాస్టర్స్ సహకారంతో యాంటి డ్రగ్ అవేర్‌నెస్ ర్యాలీ 2026 నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మత పెద్దలు, పోలీసులతో పాటు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, పోలీసు అధికారులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

సారమ్మకు బిఆర్ఎస్ నేతల నివాళులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన దొంతిరెడ్డి సారమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు యూత్ నాయకులు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

15 నుండి ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలు



ప్రజాపక్షం/ధర్మసాగర్: అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఈ నెల 15న నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎఐకెఎస్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్ పిలుపునిచ్చారు.గురువారం ధర్మసాగర్ బస్టాండ్ సెంటర్‌లో ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొడుగు వెంకట్ మాట్లాడుతూ, ఈ నెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 15న జరిగే రైతు బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందా కరత్, ఎఐకెఎస్ అఖిల భారత అధ్యక్షుడు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్‌తో పాటు పలువురు జాతీయ రైతు సంఘాల నాయకులు హాజరవుతారని వెల్లడించారు.బహిరంగ సభకు ముందు నల్లగొండలో భారీ మహాప్రదర్శన నిర్వహించనున్నామని, రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు, సాంస్కృతిక బృందాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పటికీ రైతులకు అవసరమైన సబ్సిడీలు, రాయితీలు అందించకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ ఐక్యతను చాటుతూ ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని, ఈ నెల 15న నల్లగొండలో జరిగే రైతు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రవి, చార్లెస్, సమ్మయ్య, ప్రశాంత్, ఎల్లమ్మ, కవిత, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల సేవే లక్ష్యం.. యువత ఆశయ సాధనకు కృషి



ప్రజాపక్షం/హనుమకొండ: నిరుద్యోగ యువత ఆశయాల సాధనకు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రక్షణ సేన వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పోరాడిన తనకు యువత, నిరుద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. సామాజిక న్యాయం, బహుజన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా తనకు ఒక్క అవకాశం కల్పించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు.కాకతీయ విశ్వవిద్యా లయంలో విద్యనభ్యసించి పీహెచ్‌డీ సాధించిన తాను ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని, పేదరికం నుంచి వచ్చిన వ్యక్తిగా సామాన్యులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బహుజన బిడ్డగా తనను ఆశీర్వదించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో హామీలిచ్చి గెలిచిన కొందరు ప్రజాప్రతినిధులు పాలక పక్షాలకు అనుకూలంగా మారారని, తాను మాత్రం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాడతానని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన బీసీ బిడ్డకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారని ఎన్నికల ఇన్‌చార్జి ఇస్మాయిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి వీర బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మాడిపల్లి వెంకటేశ్వరరావు, రాజిరెడ్డి, జిల్లా నాయకులు శ్రీశైలం, సుమన్ సుతేజ్ రవి, రాధాకృష్ణ రమాదేవి, రవికుమార్, సోల్తి కిషోర్, నిశాంత్ రావు, చిలుక ప్రవీణ్, విద్యార్థి నాయకులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

నానో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : ములుకనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో ఇఫ్కో ఆధ్వర్యంలో నానో ఎరువుల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుకనూరు సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎం. రాం రెడ్డి, ఇఫ్కో ప్రతినిధులు జె. అక్షయ్ రెడ్డి, షిండే విశాల్, మండల వ్యవసాయ అధికారి పద్మ, టి.ఆర్.వి.కె సైంటిస్ట్ డా. ఇ. నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్నినో పరిస్థితుల వల్ల ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి, సమతుల్యమైన ఎరువుల వినియోగం ఎలా చేసుకోవాలో వివరించారు.

24వ తేదీన సామూహిక సత్యనారాయణ, సాయి సత్యవ్రతాలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ సాయిబాబా మందిరంలో ఈనెల 24వ తేదీ మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, సాయి సత్యవ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న విశేష పూజా కార్యక్రమాలు, వ్రతాల వివరాలతో రూపొందించిన కరపత్రాన్ని వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ చందుపట్ల దేవేందర్ రెడ్డి, వాహినీ దేవి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మందిర చైర్మన్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున భక్తుల ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందించేలా విశేష పూజా కార్యక్రమాలు, సామూహిక వ్రతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి జ్వాలాతోరణ కార్యక్రమం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నట్లు పేర్కొన్నారు.మందిర ధర్మకర్త, పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ సామూహిక వ్రతాల్లో పాల్గొనేందుకు 200 జంటలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్రతాలకు అవసరమైన పూజా ద్రవ్యాలను మందిరం తరపునే సమకూర్చనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మందిర , సాయి సేవకులు మధు, పురుషోత్తం, రమేష్ తదితరులతో పాటు మందిర సిబ్బంది సాయికృష్ణ, రాజు పాల్గొన్నారు.

ఇటికాలపల్లిలో 19 ఏళ్ల యువతి అదృశ్యం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటికాల పల్లి గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 11వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో పక్కింటికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాలేదు. తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో యువతి తల్లి ఒగ్గు రజిత బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన యువతి ఆచూకి కోసం అన్ని కోణాలలో విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ వెల్లడించారు.

బాధిత కుటుంబానికి అండగా ఏకశిల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి

ప్రజాపక్షం/హనన్ పర్తి : హనన్ పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన మాచర్ల భిక్షపతి (40) ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న ఏకశిలా విద్యాసంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న చైర్మన్ తక్షణ సహాయంగా రూ.25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, ఆ కుటుంబంలోని పెద్ద కుమార్తె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ఆమె విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అయ్యే ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని భరోసా ఇచ్చారు.కష్టాల్లో ఉన్న ఒక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, ఆ కుటుంబంలోని చిన్నారి భవిష్యత్తుకు విద్య ద్వారా భరోసా కల్పించడం ఎంతో గొప్ప విషయం. ఆపద సమయంలో ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు, పిల్లల చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలనే చైర్మన్ గారి నిర్ణయం విద్య పట్ల, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం అని, ఆర్థిక సహాయం ఒక కుటుంబానికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తుంది. కానీ ఒక చిన్నారి చదువు బాధ్యత తీసుకోవడం ఆమె జీవితానికి, భవిష్యత్తుకు గొప్ప భరోసా కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో సువిజ రెడ్డి, పాందురంగం, పి. సాంబయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆత్మ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించగా నడికూడ ఎంఏఓ పోరిక జైసింగ్,టిఆర్వికే శాస్త్రవేత్త డాక్టర్ బి.వి.రాజ్‌కుమార్ పాల్గొని రైతులకు యాసంగి పంటల సాగు,పంటల మార్పిడి,నీటి యాజమాన్యం,సమగ్ర చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఎంఏఓ పోరిక జైసింగ్ మాట్లాడుతూ రాబోయే యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని యాసంగి సీజన్‌లో శనగ,పెసర, మినుము,వేరుశనగ,ఆవాలు తదితర ప్రత్యామ్నాయ పంటలను భూమి స్వభావం,నీటి లభ్యత,స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ విస్తరణ అధికారులు జంగే భాస్కర్, జోరు ప్రశాంత్, సూత్రపు గోపినాథ్, రామకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

సంతలో దొంగల బెడద.. వ్యాపారులకు రక్షణ కరువు!

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలకేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వారాంతపు సంతలో దొంగతనాల ఘటనలు వ్యాపారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి .సంతలో వ్యాపారులకు సరైన భద్రత లేకపోవడంతో తమ సరుకులకు రక్షణ కరువైందని బాధితుడు అనీల్ ఆవేదన వ్యక్తం చేశారు.సంతలో తాను విక్రయించేందుకు ఉంచిన కూరగాయల నిల్వను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించడంతో నష్టపోయినట్లు తెలిపారు.ప్రతివారం వివిధ గ్రామాల నుంచి రైతులు,వ్యాపారులు వచ్చి వ్యాపారాలు నిర్వహించే సంతలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.సంత నిర్వహణ ఎవరి ఆధీనంలో ఉందో,వ్యాపారులకు భద్రత కల్పించే బాధ్యత ఎవరిదో తెలియని పరిస్థితి నెకొందని ప్రశ్నించారు.సంబందిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి సంత నిర్వహణపై స్పష్టత ఇవ్వడంతో పాటు నిఘా భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లా స్థాయి పోటీలకు పాలకుర్తి విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/పాలకుర్తి:విద్యార్థులలో ఓటు హక్కుపై అవగాహన కల్పించే లక్ష్యంతో పాలకుర్తి ఉన్నత పాఠశాలలో గురువారం నియోజకవర్గ స్థాయి ఓటరు అవగాహన క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. క్విజ్‌లో బి సంధ్య, ఎండీ సనా, ఎల్ సంజన వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వ్యాసరచనలో సీహెచ్ కృపజ, కె శ్రీశాంతి, ఎన్ ఉదయశ్రీ విజేతలుగా నిలిచారు. వీరంతా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు దేవా నాయక్, పద్మజ, ఇంచార్జి హెచ్ఎం రమేష్, గెజిటెడ్ హెచ్ఎం వెంకటేశం, శేఖర్‌రెడ్డి, నరేందర్, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలను అభినందించారు.

ఏజెన్సీ పెట్రోల్ బంక్‌లో భద్రత గాలికి!

ప్రజాపక్షం/కన్నాయిగూడెం : మండల పరిధిలోని ముప్పనపల్లి ప్రభుత్వ గిరిజన పెట్రోల్ బంక్ లో కనీస సౌకర్యాలు భద్రత ప్రమాణాలు లేకపోవడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి, ప్రభుత్వ నిబంధనలు చమురు సంస్థల పౌరసేవా నియమావళిని బేకాతరు చేస్తూ బంక్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, మరో వైపు వారంరోజులకు పైగా పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేక పోవడంతో వాహన దారులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే ఆదునుగా బయట కిరాణా దుకాణాల్లో కొందరు లీటర్ పెట్రోల్, డీజిల్ పై రూ. 20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితం గాలి, నాణ్యమైన తాగునీరు, మరుగు దొడ్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫిర్యాదుల పుస్తకం అందుబాటులో ఉంచాల్సినప్పటికి ఎక్కడ కనపడవు. సేవలు నిరాకరించిన, భద్రత ప్రమాణాలు పాటించకపోయిన జాతీయ వినియోగదారు హెల్ప్‌లైన్ నెంబర్ 1915పై ఫిర్యాదు చేయవచ్చు. బంక్‌పై పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, శాఖల అధికారులు తనీఖీలు నిర్వహించి భద్రత లోపాలను సరిదిద్దడంతో పాటు, భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పెంచిన ఇంటి పన్నుల తగ్గించాలి



ప్రజాపక్షం/ములుగుః ములుగు పురపాలక సంఘం పరిధిలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పింగిలి నాగరాజు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే వ్యాపారాలు మందగించి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రియ లెస్టేట్ రంగం కుంటుపడడం, నిర్మాణ వ్యయాలు పెరగడంతో కొత్త భవనాల నిర్మాణాలు తగ్గాయని పేర్కొన్నారు. వర్షాభావంతో వ్యవసాయ రంగం కూడా ఆశాజనకంగా లేదన్నారు. పురపాలక సంఘంగా మారినంత మాత్రాన పన్నులు భారీగా పెంచడం సమంజసం కాదన్నారు. పన్నుల భారాన్ని వ్యాపారులు వస్తువుల ధరల పెంపు రూపంలో ప్రజలపై మోపే అవకాశం ఉందని పేర్కొన్నారు. నేరేడుచర్ల పురపాలక సంఘంలో పన్నుల పెంచలేదని, గ్రేటర్ వరంగల్‌లోని ములుగుతో పోలిస్తే పన్నులు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పెంచిన పన్నులు వెంటనే తగ్గించాలని నాగరాజు కోరారు.

రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలి



ప్రజాపక్షం/జనగామ: రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలని జనగామ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖీలకు నిర్వహించిన ఐదురోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం పూర్తయిన సందర్భంగా నర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని మాట్లాడుతూ ప్రతి కృషి సఖీ తమ పరిధిలోని 125 మంది రైతులను ఎంపిక చేసుకొని వారికి ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, రసాయన ఎరువుల, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా రైతులకు కలిగే ఆర్థిక పర్యావరణ ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల ప్రభావం, ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ మంచి ధర లభించేందాల సేంద్రీల దృవీకరణ ప్రాధాన్యతను రైతులకు వివరించాలని సూచించారు. డిర్‌డిఓ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి కృషి సఖీ తమ పరిధిలోని మహిళా సంఘాల గ్రామ సంస్థల సమావేశాల్లో ప్రకృతి వ్యవసాయంపై చర్చించి సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి నూరుద్దీన్, ఏడిఏ వసంత, సుగుణ, డిపిఎం నళిని, మారి సంస్థ ప్రతినిధులు మారపాక వెంకటస్వామి, గాండ్ల రాజు, చాగంటి నరేష్, వెంకట వంశీ, రావుల రాజేందర్‌తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవం



ప్రజాపక్షం/భూపాలపల్లి: దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పొనగంటి లావణ్య పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని రావి నారాయణరెడ్డి భవన్‌లో గురువారం వార్షికోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, నవంబర్ 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 20వ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2006లో ప్రారంభమైన దళిత హక్కుల పోరాట సమితి గత రెండు దశాబ్దాలుగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. నేటికీ దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు కులవివక్ష, అంటరానితనం, దాడులు, భూసమస్యలు, విద్యా, ఉపాధి రంగాల్లో అసమానతలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువల సాధన కోసం అణగారిన వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దళితులపై దాడులను అరికట్టి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లా నుంచి సమితి నాయకులు, దళితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పెద్దమాముల సంధ్య, ఉపాధ్యక్షులు పక్కల సమ్మయ్య, రమేష్, రాజయ్య, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

రైతులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాలఃఃః

కొత్త చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

ప్రజాపక్షం/నెక్కొండ : రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ఈ నెల 12 నుండి 18వ తేదీ వరకు మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు నెక్కొండ మండల సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. మంజూరు పత్రాల పంపిణీ అనంతరం ఈ నెల 19న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ నగదును జమ చేసేందుకు ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు.అర్హులైన దరఖాస్తుదారుల పెండింగ్ పరిశీలన, ఆమోద ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారని తెలిపారు.పింఛన్లకు సంబంధించి లబ్ధిదారులకు ఎదురయ్యే అభ్యంతరాలు, సమస్యల పరిష్కారం కోసం పంపిణీ కార్యక్రమాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయన్నట్లు హరిప్రసాద్ వెల్లడించారు.

నిమోనియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/ఖానాపురం : నిమోనియా వ్యాధి పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి సూచించారు. ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా బుధరావుపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమోనియా ఊపిరితిత్తులకు సోకే తీవ్రమైన ఇన్ఫ్లెక్షన్ అని, ముఖ్యంగా చిన్నారుల్లో ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందన్నారు. పిల్లలకు తల్లిపాలు, పౌష్టికాహారం అందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, ముఖ్యంగా న్యూమోకాకల్ కాంజుగేట్ వ్యాక్సిన్(పిసివి) చేయించడం ద్వారా నిమోనియా ముప్పును తగ్గించవచ్చన్నారు. దగ్గు, జ్వరం, వేగంగా శ్వాస తీసుకోవడం, ఛాతి లోపలికి వెళ్ళడం, పాలు లేదా ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిమోనియాను నివారించి చిన్నారుల ప్రాణాలను కాపాడడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర జమీరుద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు గొడిశాల భాస్కర్, భార్గవి, ఆశా కార్యకర్త జ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమ, టీచర్లు రాణి, సునీత, ఆయాలు పాల్గొన్నారు. ,

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విజేందర్‌కు కాంగ్రెస్ నేతలప రామర్శ

ప్రజాపక్షం/నెక్కొండ : అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాగ్య నాయక్ తండాకు చెందిన బట్టు విజేందర్‌ను నెక్కొండ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ ఆసుపత్రికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ విజేందర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్, తండా కాంగ్రెస్ నాయకుడు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలి

ప్రజాపక్షం/నర్సంపేట : ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బిజేపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం ఈరోజు పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బూత్ గెలిస్తేనే పార్టీ గెలుస్తుందని, ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని కోరారు. కార్యకర్తల కృషే పార్టీకి అసలైన బలం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రతీ ఇంటికీ చేరేలా చూడాలని ఆయన సూచించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర , జిల్లా నాయకులు ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 28వార్డ్ జూలూరి రోజా రాణి, నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, ఎస్‌టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ రమేష్, జిల్లాకౌన్సిల్ సభ్యులు గంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, పట్టణ జనరల్ సెక్రెటరీ సూత్రాలు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, సినీయర్ నాయకులు గాదగోని అనిల్, బ్రహ్మచారి, రవీంద్ర చారి, అనిల్, అజీమ్, వీరన్న,బద్రు, రాజు, తప్పెట్ల సతీష్ పాల్గొన్నారు.



పాకాల సరస్సు ఘటనలో నలుగురి అరెస్టు



తల్లి, ఇద్దరు చిన్నారుల మృతి కేసులో నిందితులకు రిమాండ్

ప్రజాపక్షం/ఖానాపురం : పాఖాల సరస్సులో తల్లి, ఇద్దరు చిన్నారుల మృతి చెందిన ఘటనలో నలుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కుటుంబ కలహాలు, భర్త వేధింపులే ఘటనకు కారణమని మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏలుకుర్తి హవేలికి చెందిన ఈరెల్లి మమత(28) సుమన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. అయితే ఆరు నెలలుగా సుమన్ మరో మహిళతో సంబంధం కొనసాగిస్తూ తన కుమార్తెను మానసికంగా, శారీరకంగా వేధించాడని మమత తల్లి కల్లె బోయిన రజిత ఫిర్యాదులో పేర్కొంది. ఈ వేధింపులు భరించలేక మమత ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆరోపించింది. ఫిర్యాదు మేరకు ఈ నెల 7న కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ నెల 11న ఏఈ ఈరెల్లి సుమన్(30), ఏ2 ఆకునూరి మౌనిక(32), ఏ3 ఆకునూరి శంకర్(32), ఏ4 ఆకునూరి రాజు(37)లను అరెస్టు చేశారు. దుగ్గొండి సిఐ జె శంకరరావు, ఖానాపురం ఎస్ఐ గుగులోత్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు. కేసుతో సంబంధమున్న ఇతరులపైనా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలి

ప్రజాపక్షం/రాయపర్తి : యాసంగిలో రైతులు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మండల పశువైద్యాధికారిని సౌమ్య తెలిపారు. మండలంలోని మైలారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా గ్రామ సర్పంచ్ చిర్ర వేణు అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రామన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యాసంగిలో వరి పంట సాగు చేయొద్దని, వరి పంట ఒక కిలో వడ్లు పండడం కోసం 25000 లీటర్ల నీరు అవసరమని ఎల్ నినో ప్రభావం వలన వర్షం, భూగర్భ జలాలు తగ్గడం వలన రైతులు వరిసాగు చేయకుండా, తక్కువ నీళ్లు అవసరం ఉండే పంటలు సాగు చేసుకోవాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా పప్పు ధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల పంట సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని కోరారు. ప్రభుత్వం సూచనలు పాటించాలని, రైతులు నష్టాల పాలు కావొద్దనేది వ్యవసాయశాఖ వారి విజ్ఞప్తి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ క్రాంతి, ఉప సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజేందర్, పాల్గొన్నారు.



గంగపుత్రులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి



ఘనంగా ఆచార్య సంధిరి బాలయ్య 115వ జయంతి ఉత్సవాలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : గంగపుత్రులు ఐక్యంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ శాఖ అధ్యక్షుడు, గంగపుత్ర వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ సనత్, తెలంగాణ హాస్పటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ పిలుపునిచ్చారు. గంగపుత్ర జాతిపిత ఆచార్య సంధిరి బాలయ్య 115వ జయంతి ఉత్సవాలు, వివిధ రంగాల్లో ఎన్నికైన గంగపుత్ర సంఘీయుల సన్మాన కార్యక్రమం బుధవారం వరంగల్‌లోని గంగా గార్డెన్‌లో నిర్వహించారు. ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పాక ఓంప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సంధిరి బాలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సనత్, డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ గంగపుత్రుల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో వైద్య శిభిరాల నిర్వహణకు తోడ్పడతామని పేర్కొన్నారు. హక్కుల పరిరక్షణకు భవిష్యత్తులో ఐక్య కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం వరంగల్ ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ సనత్‌కుమార్, రాష్ట్ర హాస్పటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్, సీనియర్ జర్నలిస్టు కుర్న వెంకటేశ్వర్లు, సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు తులసి కళ్యాణి, భద్రకాళి ఆలయ డైరెక్టర్ కల్లూరి పవన్‌లను జిల్లా, నగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరీ మాజీ కన్వీనర్ గోవు సుధాకర్, ప్రస్తుత కన్వీనర్ పద్మ మహిపాల్, బైరి భాస్కర్, జిల్లా, నగర, పురాల కార్యవర్గ సభ్యులు, ఫైనాన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవ క్రీడోత్సవాలు

ప్రజాపక్షం/నల్లబెల్లి : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామ పరిధి కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హైస్కూల్‌లో శుక్రవారం క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. క్రీడా జ్యోతిని వెలిగించి ఈ పోటీలను పాఠశాల కరస్పాండెంట్ ఏం కమలాకరరావు లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే క్రీడోత్సవాల ముఖ్య ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. కమలాకర్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల సంపూర్ణ వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు ఆరోగ్యవంతమైన శరీరంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడలు విద్యార్థుల్లో పట్టుదల, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొని తన ప్రతిభను చాటుకోవాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి.రాజిరెడ్డి , పి. రామారావు,ప్రిన్సిపాళ్లు జి. రణధీర్ రెడ్డి, బి. శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు, విద్యార్థుల సమష్టి భాగస్వామ్యంతో క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. క్రీడాస్ఫూర్తితో సాగిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న భారత్

ప్రజాపక్షం/నెక్కొండ : ఒకప్పుడు పేదరికం, ఆకలి, ఆర్థిక సంక్షోభంతో సతమతమైన భారత్...నేడు ప్రపంచ ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ ఆగ్రరాజ్యాల సరసన నిలుస్తోంది. మౌళిక వసతుల కల్పన నుండి అంతరిక్ష పరిశోధనల వరకు, రహదారుల నిర్మాణం నుండి స్వదేశీ ఆయుధాల తయారీ వరకు సాగుతున్న ప్రగతి ప్రయాణం పలువురిలో దేశభక్తిని, ఆనందాన్ని నింపుతోంది. ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం, చంద్రయాన్ విజయాలు, స్టార్టప్‌ల విస్తరణ, యువశక్తి, సైనిక సామర్థ్యం వంటి అంశాలు భారతీయుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతున్నాయి. ముఖయంగా గతంతో పోలిస్తే దేశం సాధించిన అభివృద్ధిని వివరిస్తూ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న సందేశాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. దేశ ప్రగతిలో రైతు, సైనికుడు, శాస్త్రవేత్త, యువత పాత్రను గుర్తు చేసుకుంటూ పలువురు గర్వంగా స్పందిస్తున్నారు. అయితే అభివృద్ధి విజయాలతో పాటు వాటి గణాంకాలను వాస్తవాలతో బేరీజు వేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరమూ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశం ఎదుగుదలే ప్రతి భారతీయుడి గర్వకారణం..ఆ ప్రగతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అనే సందేశం ప్రజల్లో వినిపిస్తోంది.

ఆస్తి పన్ను సొమ్ము జమ చేయలేదని వార్డు అధికారిపై సస్పెన్షన్ వేటు

రూ.1.13లక్షలు మున్సిపల్ ఖజానాలో జమ చేయకపోవడంపై చర్యలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వసూలు చేసిన ఆస్తి పన్ను సొమ్మును మున్సిపల్ ఖాజానాలో జమ చేయలేదన్న ఆరోపణలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. 43వ డివిజన్ కాశిబుగ్గ సర్కిల్...1 వార్డు అధికారి ఎంఏ గఫార్ ఖాన్‌ను సస్పెండ్ చేస్తూ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు అధికారి వసూలు చేసిన రూ.1,13,452 ఆస్తి పన్ను మొత్తాన్ని మున్సిపల్ ఖజానాలో జమ చేయకపోవడాన్ని తీవ్ర ఆర్థిక క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టేందుకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో హనుమకొండలోనే ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా కేంద్రాన్ని విడిచి వెళ్ళరాదని ఆదేశించారు. తన వద్ద ఉన్న మున్సిపల్ రికార్డులు, పన్ను వసూలు రిజిస్టర్లు, రశీదు పుస్తకాలు, నగదును సంబంధిత అధికారులకు అప్పగించాలని స్పష్టం చేశారు. ప్రజాధనం విషయంలో నిర్లక్ష్యం, అవకతవకలను సహించేది లేదని ప్రత్యేక అధికారి ఈ చర్య ద్వారా స్పష్టం చేశారు.

దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు



ప్రజాపక్షం/నిజాంపేట్ : దివ్యాంగ పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిజాంపేట భవిత పాఠశాల కేంద్రంలో సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. నిజాంపేట మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి యాదగిరి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాలతో సంబంధం లేకుండా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యా సమన్వయకర్త రాజయ్య, ప్రధానోపాధ్యాయులు సాగరిక, సత్యంరెడ్డి, ఉమారాణి, రాజు, ఉపాధ్యాయులు ఎల్లం, సుమలత, మన్మధ, వెంకటేష్, జాకీయా, పాఠశాల ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం దొంతి, గోమారం, పెద్దగొట్టిముక్ల గ్రామాలలోని ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, నాయకులు యాదాగౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీశైలం, లక్ష్మి కాంతరావు ఉన్నారు.

ముదిరాజ్ హక్కుల సాధనసమితి మండల ఉపాధ్యక్షుడిగా శంకర్



ప్రజాపక్షం/శివ్వంపేట : ముదిరాజ్ హక్కుల సాధనసమితి శివ్వంపేట మండల ఉపాధ్యాక్షులుగా పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి శంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు పిట్ల సాయిబాబాముదిరాజ్ చేతులమీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. ముదిరాజ్ కుల హక్కుల సాధన కోసం, కుల ఐక్యత కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్, జగన్మోహన్, తదితరులు ఉన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోకుంటే బుద్ధి చెప్తాం

తగ్గిన ఆధారాలతో పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేస్తాం

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యాదగిరి



ప్రజాపక్షం/గజ్వేల్: వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లికి చెందిన అనిల్‌రెడ్డి గత ఐదేళ్లుగా కోవర్టు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని బ్రష్టు పట్టిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పంజాల సాయిగౌడ్, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, మల్లారెడ్డి, పిట్ల రాజు, మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. వర్గల్ శివారులోని టీజీఆర్ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి తిరుగుతూ స్థానిక కాంగ్రెస్ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఆయన ఏక లింగం కాగా, ఆయనకు గ్రూపులు, వర్గాలు అంటూ ఏమీ లేవని స్పష్టం చేశారు. గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి తాము అంకిత భావంతో పని చేస్తుండగా, అన్ని పార్టీలు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన అనిల్‌రెడ్డి పార్టీ పెద్దలతో కలసి దిగిన ఫోటోలతో ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు విమర్శించారు. మల్లారెడ్డిపల్లిలో జరిగిన ఫ్లెక్సీ సంఘటనలో తమకు ఎలాంటి సంబంధం లేదని, అయితే మల్లారెడ్డిపల్లి చౌరస్తాలోని గుడి వద్ద తాము ప్రమాణం చేసేందుకు సిద్ధమని స్పష్టం చేస్తూ ఆయన అందుకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. నీ వెనక ఎవరు ఉండి మాట్లాడిస్తున్నారో తమకు తెలుసని, తప్పుడు ఆరోపణలతో చిల్లర రాజకీయాలు చేస్తున్న అనిల్ రెడ్డి భరతం పడతామని హెచ్చరించారు. తులసి మొక్కలా ఉన్న వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీలో గంజాయి మొక్కగా అనిల్ రెడ్డి మారినట్లు ఎద్దేవా చేశారు. అనిల్‌రెడ్డి చేస్తున్న రాజకీయం, ఆయన ఎవరెవరితో కలిసి తిరుగుతున్నారో? ఏఏ పార్టీలతో కలిసి పనిచేస్తున్నారో? తగిన ఆధారాలతో పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు బాలేష్, శ్రీకాంత్, శ్రీహరి, వెంకటేష్, స్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలి

రైతులకు అధికారుల సూచనలు



ప్రజాపక్షం/రామాయంపేటఃఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురిసే పరిస్థితులు లేవని రాబోయే రోజుల్లో తీవ్ర కరువు ఉన్న నేపథ్యంలో రైతులు వరిపంటలు వేయకుండా ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని అధికారులు రైతులకు సూచించారు. గురువారం మండలంలోని ఆర్.వెంకటాపూర్, సుతారిపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడిఒ షాజిలోద్దిన్, తహసీల్దార్ రజనికుమారి, వ్యవసాయాదికారి ప్రవీణ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై ఎల్ నినో ప్రభావం సందర్భంగా జరిగే నష్టాలను రైతులకు వివరించారు. వరికి బదులుగా మొక్కజొన్న, పామాయిల్, ఇతర ఆరుతడి పంటలు సాగుచేయాలని సూచించారు. ఆరుతడి పంటల్లో కూడా అధిక లాభాలు ఉన్నాయని వివరించారు. వరి పంటలు వేసి నష్టాల బారిన పడొద్దన్నారు.ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వెంకుగారి ఉమా సంజీవరెడ్డి, మద్దూరి సునీల్, ఉపసర్పంచులు అనురాధ నరేష్, చిన్నమైన యాదగిరితో పాటు పశుసంవర్ధక శాఖ ఏఈ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ తిరుపతిరెడ్డి, గృహనిర్మాణ శాఖ ఎఇ, ఎపిఎం, ఆర్ఐ గోపి, ఎంపిఒ రాజేందర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటల వైపు అడుగులు వేయాలి



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ నినో వర్షా భావ పరిస్థితులపై గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు గ్రామ ప్రత్యేక అధికారి తహసీల్దార్ శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులు వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలైన పొద్దు తిరుగుడు, మొక్కజొన్న, జొన్న, శనగలు, కూరగాయలు ఆకు కూరలు మొదలగు పంటలను సాగు చేసుకోవడం ద్వారా ఎల్ నినో పరిస్థితులను ధీటుగా ఎదుర్కొవచ్చు అని తెలిపారు. నీటి నిలువ చేసుకోవడానికి వివి– జి రామ్ జీలో ఫాం పాండ్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, మ్యాజిక్ సోక్ పిట్స్ లాంటివి చేపట్టాలని సూచించారు. రాబోయే రోజుల్లో కరెంటును కూడా సాధ్యమైనంత వరకు వాడుకొని అనవసర కరెంటును వృథా చేయొద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిడిఒ ముజాయుద్దీన్, వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి, ఉప సర్పంచ్ దేవరాజు, ఎఇ గణేష్, ఎఇఒ స్రవంతి, ఆయిల్ పామ్ సూపర్వైజర్ లక్ష్మ ణ్, సెక్రెటరీ మమత, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, గోదావరి, విఒఎ నాగరాణి, విఒ అధ్యక్షురాలు లావణ్య, ఆశ వర్కర్లు రేఖ, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

రాజకీయాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి

ఈర్ల రాజు ముదిరాజ్



ప్రజాపక్షం / పెద్ద శంకరంపేట: వ్యవసాయం తమ కుటుంబానికి తరతరాలుగా వస్తున్న వారసత్వమని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని బీరంగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు.పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లిలోని తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మామిడి, జామ తోటలతో పాటు చేపల చెరువును పరిశీలించారు. మొక్కల సంరక్షణ, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రజాసేవ ఎంత ముఖ్యమో, వ్యవసాయం ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందిపుచ్చుకుంటూ నీటిని పొదుపుగా వినియోగించి నాణ్యమైన దిగుబడులు సాధించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, యువత వ్యవసాయం వైపు ఆసక్తి చూపాలని ఆకాంక్షించారు. ప్రజాసేవ తన బాధ్యత కాగా, వ్యవసాయం తన అభిరుచి అని పేర్కొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలే సాగు చేయాలి

మండల ప్రత్యేక అధికారి పద్మ సూచన



ప్రజాపక్షం / అల్లాదుర్గం : ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రాబోయే రబీ సీజన్‌లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండి, నీటి లభ్యతను బట్టి శనగ, కుసుమ, పెసర, మినుము వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మండల ప్రత్యేక అధికారి పద్మ, వ్యవసాయ అధికారి నెలవంక సూచించారు.గురువారం మండలంలోని గడి పెద్దాపూర్, చేవెళ్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. పంట మార్పిడి పాటిస్తూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రతి నీటి చుక్కను సంరక్షించాలని కోరారు. అనంతరం జలసిరి కార్యక్రమంలో భాగంగా ఓపెన్ నల్లాల పైపులకు ఆన్ ఆఫ్ బటన్లు బిగించడంతో పాటు, అంగన్‌వాడీ పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. బోరుబావుల వద్ద ఇంకుడు గుంతలు, పశువుల నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలని, పశువులకు మేతగా గడ్డి విత్తనాలు పెంచాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి బోరుబావి, సింగిల్ ఫేజ్ మోటారు వద్ద ఆన్‌ఆఫ్ బటన్లు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఎంపిడిఒ వేద ప్రకాశ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ భాస్కర్ రెడ్డి, ఏపీవో సుధాకర్, ఇరిగేషన్ ఏఈ వైష్ణవి, పశువైద్యాధికారి డాక్టర్ మౌనిక, గ్రామ సర్పంచులు మచ్చుందర్, హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో పండే పంటలు సాగు

నగరం గ్రామంలో అధికారుల అవగాహన సభ



ప్రజాపక్షం / నిజాంపేట : ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రైతులకు నీటి సంరక్షణ, పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరికి బదులుగా సూర్యకాంతి, మొక్కజొన్న, జొన్న, శనగలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయాలని సూచించారు. నీటి నిల్వ కోసం ఫామ్ పాండ్లు, సామూహిక ఇంకుడు గుంతలు, మ్యాజిక్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వివి–జి రామ్ జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ముజాహిద్, మండల వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ గణేష్, సర్పంచ్ అంతంపల్లి సుశీల, ఉపసర్పంచ్ నాజం, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, వార్డు సభ్యులు సుభాష్, లక్ష్మ ణ్, కనకప్ప, రైతులు దేవేందర్, గోపి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఎంపి క్లినిక్ సీజ్

ప్రజాపక్షం/రామాయంపేటఃఅర్హత లేకుండా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం నిబంధనలకు వ్యతిరేకంగా ప్రథమ చికిత్స కేంద్రం ముసుగులో వైద్యం అందిస్తున్న మోహన్ క్లినిక్‌ను వైద్యాధికారులు గురువారం సీజ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు మండల పరిదిలోని లక్ష్మాపూర్ గ్రామంలో పర్యటించిన వైద్యారోగ్య శాఖ అధికారులు ఇన్‌చార్జ్ ఎఒ డాక్టర్ హరిప్రసాద్, పిహెచ్‌సి ప్రగతి ధర్మారం వైద్యులు డాక్టర్ హరిప్రియ, ఇంచార్జ్ డెమో అన్వర్, సిహెచ్ఒ కొండయ్యలు గ్రామంలోని ఆర్ఎంపి క్లినిక్‌కు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో ఉన్న మందులు, ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళ్లు, రిజిస్టర్, ప్రిస్క్రిప్షన్ చిట్టిలు పరిశీలించి నోటీసులు జారీ చేసి క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్ఎంపిలు, పిఎంపిలు ప్రథమ చికిత్సలో బాగంగా కేవలం గాయాలకు మందులు పూయడం, కట్లు కట్టడం మాత్రమే చేయాలని, వైద్యం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మారుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మల్టీజోన్ -1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాపక్షం/సిద్దిపేట : మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌ను ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు, నమోదవుతున్న కేసులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, పోలీస్ రికార్డులను క్షుణ్ణంగా పరివాలించారు. నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఒపి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై, డిజిటల్ భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వ్యక్తిగత, కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని అపరిచితులతో ఆన్‌లైన్‌లో ఓటీపీ, బ్యాంక్ పిన్‌లను, పంచుకోకూడదని, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించి వాటిని క్రమం తప్పకుండా మార్చుకోవాలని కోరారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే సమీప పోలీసులను సంప్రదించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, విదేశాలకు పంపిస్తామని డబ్బులు వసూలు చేసే దళారులను నమ్మవద్దని హెచ్చరించారు. యువత మత్తుపదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతను కాపాడుకోవల్సిన బాధ్యత ఈ సమాజంపై ఉందని, అలాంటి సమస్యల పరిష్కారం కోసం పోలీసులను నిర్భయంగా సంప్రదించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా పోలీసులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి రవీందర్ రెడ్డి, సిఐలు విద్యాసాగర్, కిరణ్, లతీఫ్, ఎస్ఐలు వివేక్, చంద్రమోహన్ లతో పాటుగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం బహిరంగసభ వేదికను పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/ సిద్దిపేట : ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించి సభ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం జిల్లా కేంద్రం నాగదేవత గుడ్ నుండి సిరిసిల్ల వెళ్లే బైపాస్ రోడ్ వెంబడి దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభ నిర్వహణ పనులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...భారీ బహిరంగ సభ ప్రాంగణం వేదిక, వివిఐపిలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మీడియా కోసం ఏర్పాటు చేయవలసిన ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీఐపీలు, అధికారుల వాహనాల పార్కింగ్, బందోబస్తు నిర్వహణ ప్రక్రియ ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, తహసిల్దార్ కిరణ్, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ, ఆర్అండ్ బి, విద్యుత్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి అధికారులు డుమ్మా



ప్రజాపక్షం/కొండాపూర్ : గురువారం కొండాపూర్ మండలకేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం పలు శాఖల అధికారులు అన్ని గ్రామాల సర్పంచులు లేకుండానే నామ మాత్రంగా కొనసాగింది. మండల అభివృద్ధి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించే సమావేశానికి అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడం 24 మంది సర్పంచ్‌లకు గాను కేవలం 10 మంది మాత్రమే హాజరు కావడం విద్దూరంగా కనిపిస్తోంది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ,అభివృద్ధి పనులపైన మాట్లాడే సర్పంచులు పలు శాఖల అధికారులు సమావేశానికి దూరంగా ఉండటం పలు విమర్శలకు తావిస్తుంది. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు,విద్యుత్, వ్యవసాయం, ఇతర మౌళిక వసతులకు సంబందించిన సమస్యలను సమావేశంలో ప్రస్తావించి పరిష్కార మార్గాలు చూపాల్సిన ఉంది .కావున ఉన్నతాధికారులు స్పందించి సర్వసభ సమావేశాలకు అన్ని శాఖల అధికారులు ,ప్రజాప్రతినిదులు తప్పని సరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ గీత కొండాపూర్, ఎంపిడిఒ సౌమ్య, తహసీల్దార్ అశోక్, సర్పంచులు ,కొన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/రామాయంపేటఃఃః

చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని సంబంధిత న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం సెక్షన్ 138 కింద నమోదైన చెక్ బౌన్స్ కేసులు పరిష్కారానికి 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జి. భవాని చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నాయమూర్తి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించిన పత్రికా ప్రకటనలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్ బౌన్స్ కేసుల కారణంగా అనేక మంది కక్షిదారులు సుదీర్ఘకాలంగా న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ సమయం డబ్బు ఖర్చు చేస్తున్నారని అటువంటి కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరింపకోవడానికి లోక్ అదాలత్ ఒక చక్కటి వేదిక అని పేర్కొన్నారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం సెక్షన్ 138 కింద నమోదైన పెండింగ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. ఫిర్యాదుదారులు ,నిందితులు పరస్పర చర్చలు జరిపి ఇరువర్గాల అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చు. లోక్‌అదాలత్ ద్వార కేసులు పరిష్కరమైతే సుదీర్ఘ న్యాయ ప్రక్రియ అనవసర ఖర్చులు , సమయం ఆదా అవుతాయి. కక్షిదారులు , తమకు సంబందించిన చెక్ బౌన్స్ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడానికి ముందుగానే సంబందిత న్యాయస్థానాలను సంప్రదించాలి. ఇరుపక్షాల మధ్య సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపి పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవడానికి న్యాయ సేవాధికార సంస్థ అవసరమైన సహకారం అందిస్తుంది. లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల అంగీకారంతో కుదిరిన రాజీకి చట్టబద్ధమైన గుర్తింపు ఉంటుంది. లోక్ అదాలత్ అవార్డు తుది, ఇరుపక్షాలపై బందనీయమైనది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడంతో పాటు న్యాయ స్థానాలపై కేసుల భారాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. న్యాయవాదులు తమ క్లయింట్లకు ప్రత్యేక లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించి రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించి పరిష్కారానికి సహకరించాలి. ఈ ప్రత్యేక లోక అదాలత్ ద్వారా చెక్ బౌన్స్ కేసుల్లో ఇరుపక్షాలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యమని న్యాయమూర్తి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని కక్షి దారులు , ఫిర్యాదుదారులు, నిందితులు, న్యాయవాదులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 21వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విజ్ఞప్తి చేస్తోంది.

గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేవేందర్ అన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని దర్దేపల్లిలో గొల్ల కురుమల జీవన పరిస్థితులపై ఆ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు జిట్టబోయిన రమేష్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందారులు గొర్రెలు, మేకలు మేతకు పోయినపుడు ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ప్రభుత్వం తక్షణమే రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా అందించాలని, పెంపకం దారులు ప్రతిరోజు జీవాలతో వందల కిలోమీటర్లు తిరగడం వల్ల తీవ్రమైన మోకాళ్ల నొప్పులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారందరికి నెలకు రూ.5వేల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు లింగన్న, నాయకులు మల్లయ్య, ఎల్లయ్య, కుమార్, కొమురయ్య, మల్లేష్, అయిలయ్య, సోమనాథ, వేణు, లచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/దేవరుప్పుల: పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అందజేయడం జరిగింది. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన 23 బాధితులకు మొత్తం రూ.11లక్షల 17వేల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు తలెత్తినపుడు వైద్య ఖర్చులు తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని, అలాంటి క్లిష్ట పరిస్థితులలో సిఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, జిల్లా నాయకులు ధర్మా రెడ్డి, నాయకులు, సర్పంచ్ కృష్ణమూర్తి గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బాలల విజ్ఞాన సదస్సులో...

ఎస్ఆర్ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



ప్రజాపక్షం/భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జంగేడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల విజ్ఞాన సదస్సులో ఎస్ఆర్ పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. తమ నూతన ఆవిష్కరణలతో ఆకట్టుకొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు. జిల్లా విజ్ఞాన శాస్త్ర అధికారి బి. స్వామి నేతృత్వంలో నిర్వహించిన ఈ సదస్సులో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. జ్యూరీ సభ్యులు రాజేంద్రప్రసాద్ (జవహర్‌నగర్, ములుగు జిల్లా పీజీటీ), జంగేడు కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి ఈశ్వరి తదితరుల పర్యవేక్షణలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ఎస్ఆర్ పాఠశాలకు చెందిన నీలరపు ఆరాధ్య, చల్లగురుగుల ఆరాధ్య సాయి తమ ఆవిష్కరణతో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినుల విజయంపై పాఠశాల చైర్మన్ ఏనుగందుల వరదరెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డీజీఎం సచిన్, జోనల్ ఇంచార్జి మానస, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం కృష్ణ చైతన్య, మార్గదర్శక ఉపాధ్యాయుడు సయ్యద్ ఇజాజ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాలకు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వెలుగు గ్రామ ఐక్య సంఘం నెలవారీ సాధారణ సమావేశం



ప్రజాపక్షం/హన్మకొండ: హన్మకొండ మండలంలోని నస్తీపూర్ వెలుగు గ్రామ ఐక్యసంఘం వారి సాధారణ సమావేశం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ సంఘంలో స్వీపర్ గా పనిచేసిన కీ.శే. ఎల్లకొండ సత్తెమ్మ పేరు మీద ఆమె కోడలు ప్రస్తుత గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు 50 కుర్చీలు దానం చేయడం చేసారు. అదేవిధంగా గ్రామ సంఘం అధ్యక్షురాలుగా పని చేసిన కీ. శే. బుచ్చి రెడ్డి, కళావతి పేరు మీద ఆమెకోడలు శ్రీలత, ఒక మైక్ సెట్ ,క్యాష్ కౌంటింగ్ మిషన్ దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిసి సావిత్రి మాట్లాడుతూ నస్తీపూర్ గ్రామ ఐక్య సంఘం అందరికి ఆదర్శంగా నిలవడానికి గ్రామ మహిళల ఆదర్శ భావాలే ప్రధాన కారణం అన్నారు. తదనంతరం దాతలకు ,ఇటీవల ఎస్‌సీఆర్‌పీ గా శిక్షణ పొంది 12 మండలాల్లో శిక్షణ ఇస్తున్న గ్రామానికి చెందిన యాస్మీన్ కి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల సాయలు ఉపసర్పంచ్ మహేందర్, కార్యదర్శి యాదయ్య, గ్రామ సంఘం కార్యదర్శి సుజాత, కోశాధికారి అక్షయ, సిసి సావిత్రి, విఒఎ ప్రవీణ్, గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారు?



ప్రజాపక్షం/చేర్యాల : కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయంను దండగ అనే అపవాదు నుండి పండుగ వాతావరణం నేలకొల్పుతాం అన్న హామి నేడు ఎమైందని చేర్యాల బిఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. రైతులు ధాన్యాన్ని కల్లాలకు తీసుకొచ్చి రోజుల తరబడి ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని చేర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ 12వ వార్డు న్‌చార్జి శివగారి అంజయ్య విమర్శించారు. గురువారం చేర్యాల పట్టనకేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, వ్యవసాయానికి నీరు, విద్యుత్ కొరతతో రైతులు ఇబందులు పడుతుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. తోణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతల పరశురాములు, యాటబిక్షపతి, అమర్‌గౌడ్, రాచకొండ శ్రీనివాస్, శనిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి కోటయ్య



ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ధూళిమిట్ట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ధూళిమిట్ట మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని నాలుగు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్విజ్‌లో ధూళిమిట్ట విద్యార్థిని ఎ.శృతి ప్రథమ స్థానం సాధించగా బైరాన్‌పల్లి పాఠశాల విద్యార్థి డి. ప్రణీత్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే వ్యాసరచనలో కె. సంజన ప్రథమ స్థానంలో నిలవగా, బైరాన్‌పల్లి పాఠశాల విద్యార్థి డి. ఆరాధ్య ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ ధూళిమిట్ట మండల విద్యాశాఖ అధికారి కోటయ్య, ధూళిమిట్ట మండల కాంప్లెక్స్ ఎచ్ఎం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుక వెంకటయ్య విజేతలకు శుభాకాంక్షలు తెలిపి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన పెంపొందించుకోలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధూళిమిట్ట తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐ నవీన్, మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేగంపేట గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొమ్ము కోటి



ప్రజాపక్షం/బెజ్జంకి: మండల పరిధిలోని బేగంపేట గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన కొమ్ము కోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూట్లు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బోయిని ప్రశాంత్ తెలిపారు.మానకొండూర్ శాసన సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.కవ్వపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ జనగం శంకర్,మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బోయిని ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామ ఎస్సీ సెల్ సమావేశాన్ని నిర్వహించి ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.తనపై పమ్మకంతో ఎన్నికకు సహకారించిన రాష్ట్ర,జిల్లా ,మండల స్థాయి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొరివి లక్ష్మణ్,నాయకులు లింగయ్య,హరీష్,రాజేందర్,అంజయ్య,బాబు,సంజీవ్,చిన్నా,రాజయ్య,సంతోష్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కేంద్రంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా కోలాహలంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రశాంత్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో, రైతుల సంక్షేమంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో నాయకులు నరేష్, బాలరాజు, విద్యానాథ్, సందీప్, సర్పంచ్ నర్సింగ రావు, సిద్దులగుట్ట చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, హరీష్, శ్రీనివాస్, బాలకిషన్, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు విలువ రాజ్యాంగ విలువలు తెలుసుకోవాలి

ప్రజాపక్షం/తాడ్వాయి: మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎలక్ట్రోరల్ లిటరసీ కమిటీల ఆధ్వర్యంలో ఓటు నమోదు ప్రక్రియ దాని విలువ, రాజ్యాంగం యొక్క విలువల గురించిన అంశాలతో మండల స్థాయి వ్యాస రచన మరియు స్పీచ్ కాంపిటీషన్స్ నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. వ్యాస రచనలో ఇంద్రానగర్ విద్యార్థి ధరమ్ సింగ్, స్పీచ్‌లో కేజీబీవీ విద్యార్థిని ఐశ్వర్య ప్రథమ స్థానం పొందారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి ఇంద్రానగర్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధరలకే బియ్యం విక్రయించాలి

ప్రజాపక్షం/వాజేడు: మండలంలోని నాగారం గ్రామంలో గురువారం కిరాణా దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే బియ్యం విక్రయించాలని, ప్రతి కిరాణా దుకాణం వద్ద బియ్యం ధరలకు సంబంధించిన పట్టికను ఏర్పాటు చేయాలని వాజేడు తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ సూచించారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరళకే బియ్యం అందించాలని, ధరల విషయంలో పారదర్శకత పాటించాలని ఆయన స్పష్టం చెశారు. ఈ తనిఖీల్లో మండల గిర్దావర్ ఎన్. కుమారస్వామి, . శంకర్, పేరూరు మున్వర్ తదిరరులు పాల్గోన్నారు.

వినూత్న ఆలోచనలకు నిపుణుల చేయూత

ప్రజాపక్షం/ములుగుః గ్రామీణ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలుచుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి సూచించారు. గురువారం ములుగులో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన 40 మంది ఆవిష్కర్తలకు నిపుణులు మార్గదర్శనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది విడతల్లో 800కు పైగా ముఖాముఖి సంప్రదింపులు నిర్వహించి, 70 మందికి పైగా స్థానిక మెంటార్లను గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు సోహెల్ ఖాన్, రమేష్‌గౌడ్, అదనపు డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ పాల్గొన్నారు.

పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి: టిఎస్‌యుటిఎఫ్

ప్రజాపక్షం/దేవరుప్పుల: రాష్ట్ర ప్రభుత్వం రెండో పీఆర్సీ అమలులో జాప్యం చేయకుండా వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకుడు బుర్రా రమేష్ డిమాండ్ చేశారు. గురువారం దేవరుప్పుల జెడ్పీపీఎస్‌లో నిర్వహించి మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు నష్టం కలిగించే జీవో 25ను రద్దు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పాఠశాలల్లో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా డి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈ రమేష్, ఉపాధ్యక్షులుగా అంజయ్య, మాధవి, కోశాధికారిగా సుర్జిత్, కార్యదర్శులను కూడా ఎన్నుకోవడం జరిగింది.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/తాడ్వాయి: మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీలో సర్పంచ్ కొమరం శైలజ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కాక రంజిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందించాలనే సంకల్పంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి సంఙెమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కడారి శ్రీకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి జాలిగపు జంపన్న, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ తదుతరులు పాల్గోన్నారు.

ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

ప్రజాపక్షం/గూడూరు: గ్రామంలో భూగర్భజలాలను పెంపొందించడంతో పాటు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరించేందుకు గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.గురువారం గ్రామానికి చెందిన గట్టి గొర్ల నాగేష్ షేక్ మున్ని నివాసాల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకాలా చేయడం ద్వారా భూగర్భజలాలను పెంచుకోవచ్చుని తెలిపారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇంటి నుంచి బయటకు వెళ్లే నీరు వీధుల్లో నిల్వ ఉండకుండా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. మురుగునీరు నిల్వ ఉండకపోవడంతో దోమల బెడద తగ్గి సీజనల్ వ్యాధుల నివారణకు కూడా దోహదపడుతుందని వివరించారు. గ్రామ ప్రజలందరూ ఈక్రార్యక్రమంలో భాగస్వాములైన తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన ఆదర్శ గ్రామంగా గూడూరును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి ఎంపిఓ సత్యనారాయణ కార్యదర్శి తిరుమల నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి ఎండీ రసూల్ వార్డు సభ్యులు చీరబోయిన కుమార్ ధారవత్ కిషన్ పిల్డ్‌అసిస్టెంట్ సదయ్య తదితరులు పాల్గోన్నారు.



తండా పంచాయతీలకు రెవెన్యూ హోదా కల్పించాలి!

ప్రజాపక్షం/గూడూరు: తండా పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి ప్రతి పంచాయతీకి రూ. కోటి నిధులు విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంతో పాటు గిరిజనుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల స్థాయి నాయకులతో నిర్వహించిన సమావేశంలో వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తండా పంచాయతీలకు ఇఇప్పటికీ పూర్తిస్థాయిలో రెవెన్యూ గ్రామాల గుర్తింపు లభించలేదని దీంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని తండా పంచాయతీలకు కోటి రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు అటవీ హక్కుల చట్టం కింద జారీ చేసిన హక్కు పత్రాలు పైతం పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారు పుస్తకాలు బ్యాంక్ రుణాలకు ఉపయోగపడుతుండగా మరికొన్ని పుస్తకాలు సంబంధిత అధికారుల వద్ద సరైన విధంగా అమలు కాకపోవడంతో రైతులు రుణాలు పొందలేకపోతున్నారని వివరించారు.ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఆధారంగా బ్యాంక్ రుణాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సభలో గూడూరు మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం కోసం భూసేకరణ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకొనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రాణాలర్పించిన టాను నాయక్ విగ్రహ ప్రతిష్ట అంశాన్ని కూడా కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్నట్లు వెల్లండించారు. ఈకార్యక్రమంలో జగన్ నాయక్ బాలు నాయక్ సుందర్ నాయక్ రెడ్యా నాయక్ శ్రీను నాయక్ హరి నాయక్ వెంకన్న నాయక్ రమేష్ నాయక్ దీవిలాల్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.



క్షేత్రస్థాయి పరిశీలనతోనే పరిపాలనపై సంపూర్ణ అవగాహన



ప్రజాపక్షం/భూపాలపల్లి: విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరిపాలనా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ సూచించారు. విద్యా పర్యటనలో భాగంగా గురువారం చెల్పూర్ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు భూపాలపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవల గురించి విద్యార్థులకు వివరించారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం, సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పౌర సంబంధాల శాఖ పాత్రను డీపీఆర్ఓ శ్రీనివాస్ వివరించారు. జిల్లా కలక్టర్, ఇతర ఉన్నతాధికారుల విధులు, ప్రభుత్వ శాఖల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో సివిల్ సర్వీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.

ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రజా సంక్షేమం, ఆత్మగౌరవమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. మండలంలోని బండనాగారం గ్రామంలో గురువారం పర్యటించిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బూసరాజు పద్మ నూతన నివాసాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పేదలకు సొంతింటి కల మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆ కలను నిజం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహ్మద్ మసూద్, రాములు, నర్సింగరావు, నాయకులు జంగిటి విద్యానాథ్, నరేష్, కార్యకర్తలు, తదితులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/జనగామ : కాంగ్రెస్ యువ నాయకులు, చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చేర్యాల, కొమురవెల్లి, బచ్చన్నపేట, తరిగొప్పుల, మద్దూర్, దూల్మిట్ట, జనగామ పట్టణాల్లో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆయన జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా తన తండ్రి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఉదయం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేర్యాల మార్కెట్‌లో ఆయన జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బచ్చన్నపేటలో జరిగిన మండల పరిషత్ సమావేశంలో పాల్గొన్నారు. కొడ్వటూర్ దేవస్థానంలో ప్రత్యేకంగా మొక్కులు చెల్లించారు. అనంతరం జనగామ పట్టణంలోని తన నివాసంలో అభిమానుల సంక్షంతో తన జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 22వ వార్డు, 30వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వారి ఇంటికి వెళ్లి సంబురాలు జరిపారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడకల కోసం అనేక మంది గ్రామాల నుండి తరలి వచ్చారు. యువ నాయకుడిగా ఉన్న ప్రశాంత్‌రెడ్డి కార్యకర్తల ఆదరణలు పొందడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్య పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రశాంత్‌రెడ్డికి పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి స్వయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.